# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక రోడ్, న్యూ ఢిల్లీ 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

## రైలు బడ్జెట్ 2013-14 పై బీజేపి అధ్యక్షులు

## శ్రీ రాజ్నాథ్ సింగ్ గారి ప్రకటన

యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క రైలు బడ్జెట్ 2013-14 ఒక కనికట్టు మాత్రమే, ఎదుకంటే ప్రయాణీకుల చార్జీలు బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ముందే పెంచేసారు. ఇప్పుడు ప్రభుత్వం సరకు రవాణాలో ఇంధన ధరల మార్పునుబట్టి అయ్యే మార్పులను తెచ్చింది. దానివలన ఆ రవాణా ఖర్చులు 5 శాతం పెరుగనున్నాయి. సరకు రవాణాలో పెంపు దేశంలో అన్నీ వస్తువుల ధరలలో పెంపుకు దారితీస్తుంది.

రైలు బడ్జెట్ లో ప్రయాణీకుల చార్జీలలో తాత్కాల్ రిజర్వేషణ్, సూపర్ఫాస్టు చార్జీలను పెంచింది. యు.పి.ఎ. యొక్క దిక్కుతోచని పరిస్తితి, ఆర్థిక అనిర్వాహణ ప్రభావాలు రైల్వే మీద కూడా ప్రభావం చూపాయి.

క్రొత్త రైలు మార్గాల నిర్మాణాన్ని కుదించి (2013-14 లో మొత్తం 400 కి.మీలు మాత్రమే ప్రతిపాదించింది), యు.పి.ఎ. ప్రభుత్వం రైలు మార్గాల నిర్మాణం విషయంలో దానికి ముందుచూపు లేదని నిరూపించు కొన్నది. ప్రయాణీకుల భద్రత విషయంలో ముందు చూపు లేకపోవడం, రైల్వే వనరుల పెంపు లేనందున సంస్థ చాలా నష్టాలకు లోనవుతున్నది.

రైలు మంత్రిత్వ శాఖ దాని ఆదాయ వ్యయాల్లో చాలా వెలితిని చూపిస్తున్నది, అంతేగాక ప్రయాణీకుల భద్రత, వనరుల పెంపుకు సూచనలు కూడా లోపించాయి. సంస్థలో పెరుగుతున్న నష్టాలకు సామాన్యుడు ధరకట్టవలసి వస్తున్నది. ఈ రైలు బడ్జెట్ యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క చేతగానితనాన్ని, భారత రైల్వే సంస్థను పునరుద్దరిచేందుకు కావలసిన ముందుచూపు లేకపోవడాన్ని బట్టబయలు చేసింది.

(ఒ.పి. కోహ్లి)

కేంద్ర కార్యాలయ అధికారి